ప్రజాశక్తి

శుక్రవారం 5 జూలై 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





8 నుండి ఉచితంగా ఇసుక

- ఇప్పటికే 8 స్టాక్ పాయింట్లలో 3.70 లక్షల క్యూబిక్ మీటర్లు నిల్వ
- తవ్వకం, రవాణా, లోడింగ్, సీనరేజీ ఫీజు నామమాత్రపు వసూలు
- రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపుల అభివృద్ధికి వినియోగం
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో ఉచిత ఇసుక విధానం పటిష్ట అమలుకు కృషిచేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. ప్రజాప్రయోజనార్ధం రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలుచేసేందుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఛాంబర్‌లో కలెక్టర్ జి.సజన అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ (డీఎల్‌ఎస్‌సీ) సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సజన మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అమలుచేయాలని నిర్ణయించినందన్నారు. ఈ మేరకు జిల్లాస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించి, ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 12 ఇసుక నిల్వ కేంద్రాలకు సంబంధించి ఎనిమిది కేంద్రాల్లో 3,69,588 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు. ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఖర్చు, సీనరేజ్ ఫీజు మాత్రమే నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తామన్నారు. ఈ మొత్తంలో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ ఖజానాకు వెళ్లదన్నారున. నేరుగా జిల్లా, మండల పరిషత్తులు, పంచాయతీలకు వెళ్తుందన్నారు. ఈ మొత్తాన్ని రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపులు తదితరాల అభివద్ధికి వినియోగిస్తామన్నారు. ఇసుక నిల్వ కేంద్రాల వద్ద నామమాత్రపు రుసుం వివరాలను ప్రదర్శించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం శక్తిమంతమైన ఆన్‌లైన్ అనుసంధాన ఇసుక విధాన రూపకల్పనకు కసరత్తు చేస్తోందన్నారు. ఈలోగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని మైన్స్ అండ్ జియాలజీ, రెవెన్యూ, రవాణా, పోలీస్ తదితర శాఖల అధికారులు పటిష్ట అమలుకు కృషిచేయాలని కోరారు. ఇందుకు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా ఇసుక కొరత లేకుండా చూసేందుకు

(మిగతా 2లో)





విజయవాడ సిద్ధార్థ కళాశాల వద్ద విద్యార్థులను, నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు; ప్లకార్డు పట్టుకుని నిరసన తెలుపుతున్న బాలుడు

విద్యార్థులపై పోలీసు జులుం

- నీట్, నెట్ పేపర్ల లీకేజీలపై నిరసన
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో విద్యా సంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి - యంత్రాంగం : నీట్, నెట్ పరీక్షల లీకేజిపై సమగ్ర విచారణ జరపాలని, ఎన్‌టిఎను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యాన గురువారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో విజయవంతమైంది. ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్, పిడిఎస్‌యు, పిడిఎస్‌యు, ఎఐఎస్‌ఎ, ఎన్‌ఎస్‌యుఐ, పిడిఎస్‌ఒ సంఘాల ఆధ్వర్యాన చేపట్టిన బంద్‌తో రెండు జిల్లాల్లో ఎల్‌కెజి నుండి పిజి విద్యాసంస్థల వరకు మూతపడ్డాయి. రెండు జిల్లాల్లోనూ పలుచోట్ల విద్యార్థులు ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. బంద్‌లో భాగంగా విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల వద్ద శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను ప్రభుత్వం పోలీసులతో నిర్బంధించి అరెస్ట్ చేయించింది. విద్యార్థులను, నేతలను పోలీసులు విచక్షణారహితంగా ఈడ్చుకెళ్లి వ్యానులో ఎక్కించారు. అక్రమంగా అరెస్టు చేసి మాచవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నేతలపై 170 బిఎన్‌ఎస్ అనే కొత్త చట్టం కింద కేసులు నమోదుచేశారు. ఈ సందర్భంగా

(మిగతా 2లో)

న్యాయం చేయండి

మహిళా కమిషన్‌ను ఆశ్రయించిన కరిష్మా తల్లిదండ్రులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

'మా కుమార్తె మరణం వెనుక నిజాల్ని నిగ్గు తేల్చాలి.. మాకు మా కూతురి మరణంపై అనేక అనుమానాలు ఉన్నాయి, అల్లారుముద్దుగా పెరిగి ఆరోగ్యంగా ఉన్న మా కుమార్తె అర్ధాంతరంగా ప్రాణాలు విడవడాన్ని మేం తట్టుకోలేకపోతున్నాం" అని కరీష్మా తల్లిదండ్రులు రాష్ట్ర మహిళా కమిషన్ ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. విజయవాడ అజిత్‌సింగ్ నగర్ లూనా సెంటర్‌లోని మదర్సా విద్యార్థిని కరిష్మా (17) అనుమానాస్పద స్థితిలో మతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ కూడా సూమోటోగా కేసును స్వీకరించింది. అలాగే కరిష్మా తల్లిదండ్రులు, బంధువులు గురువారం మంగళగిరిలోని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకట లక్ష్మిని కలిసి కరిష్మా మృతిపై తమ అనుమానాలు, సందేహాలను చెప్పుకున్నారు. తమది కష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామని, తమ కుమార్తె కరిష్మా ఏడో తరగతి పూర్తి చేసిందని వివరించారు. మూడేళ్ల అరబిక్ కోర్సు



కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకట లక్ష్మిని కలిసి వినతిపత్రం అందిస్తున్న కరిష్మా తల్లిదండ్రులు

చదివేందుకు ఏడాది కిందటే మదర్సాలో చేర్పామన్నారు. బాలికకు అనారోగ్యంగా ఉన్నందున అంబులెన్స్‌లో విజయవాడ ఆస్పత్రికి తీసుకెళుతున్నామని మదర్సా నిర్వాహకులు తమకు ఫోన్ చేసినట్లు చెప్పారు. అయితే, తమ బంధువులు ఆస్పత్రికి వెళ్లేటప్పటికి మదర్సా నిర్వాహకుడే సొంత కారులో బాలికను తెచ్చారన్నారు. ఆయన ఆస్పత్రికి తెచ్చేటప్పటికే కరిష్మా మరణించి ఉందని వైద్యులు తెలిపారని వివరించారు. అది కచ్చితంగా ఫుడ్ పాయిజన్ కాదని, ఏదో అఘాయిత్యంతోనే తమ కుమార్తె ప్రాణాలను పొట్టనబెట్టుకున్నారని

(మిగతా 2లో)

మైనింగ్ శాఖ ఫైళ్ల దగ్ధంపై విచారణ

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

మైనింగ్ శాఖ ఫైళ్ల దగ్ధంపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని మైన్స్ అండ్ ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బుధవారం రాత్రి కృష్ణాజిల్లా పెనమలూరు మండలం యనమలకుదురు కరకట్టపై మైనింగ్ శాఖకు చెందిన కీలక ఫైళ్లను కొందరు దగ్ధం చేసినట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. మంత్రి కొల్లు రవీంద్ర గురువారం మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తప్పిదాలను కప్పిపుచ్చుకునే క్రమంలోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోందన్నారు. ఈ ఘటనలో కొంత మంది అధికారుల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోందని వివరించారు. ఈ ఘటనలో భాగస్వాములైన ఏ ఒక్కరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు.



రూ.2.46 కోట్ల అక్రమ సిగరెట్లు స్వాధీనం

సెంట్రల్ జిఎస్‌టి అధికారుల వెల్లడి

ప్రజాశక్తి - విజయవాడ : జిఎస్‌టి చెల్లించని 49 లక్షల 20 వేల సిగరెట్లను విజయవాడ సెంట్రల్ జిఎస్‌టి యాంటి విజన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణాజిల్లా గన్నవరంలో బుధవారం స్వాధీనం చేసుకున్న వీటి విలువ రూ.2.46 కోట్లు ఉంటుందని అధికారులు వెల్లడించారు. అధికారుల కథనం ప్రకారం.... డిటిడిసి ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ ద్వారా గన్నవరానికి అక్రమంగా సిగరెట్లు రవాణా అయినట్లు నిర్దిష్ట నిఘా ద్వారా సెంట్రల్ జిఎస్‌టి అధికారులు గుర్తించారు. దీంతో బుధవారం జిఎస్‌టి నిఘా అధికారులు గన్నవరం డిటిడిసి హబ్ ప్రాంగణానికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. పెద్దపెద్ద అట్టపెట్టెల్లో పేర్చిన ప్యాకింగ్‌లను గమనించి పరిశీలించారు. వాటిలో గోల్డ్‌స్టెప్, గోల్డ్ విమల్ బ్రాండ్ పేరుతో సిగరెట్లు ఉన్నాయి. బీహారు రాష్ట్రం పాట్నా నుండి మెస్సర్స్ గోల్డ్‌స్టెప్ టుబాకో ప్రైవేటు లిమిటెడ్ పేరుతో ఇవి రవాణా అయ్యాయి. వీటి ఇన్వాయిస్‌లను కూడా నిశితంగా పరిశీలించగా, విలువ తప్పుగా

(మిగతా 2లో)



గన్నవరం డిటిడిసి హబ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సెంట్రల్ జిఎస్‌టి అధికారులు

అల్లూరి స్ఫూర్తి అందరికీ ఆదర్శం

కలెక్టర్ డాక్టర్ సృజన



ప్రజాశక్తి - విజయవాడ : మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డా. జి.సజన అన్నారు. తెలుగు ప్రజల పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహా యోధుడు అల్లూరి జయంతిని పురస్కరించుకొని నగరంలోని కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ సజన మాట్లాడుతూ మన్యం ప్రజల్లో అల్లూరి తెచ్చిన చైతన్యం, ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకునేందుకు బ్రిటిష్‌వారిపై ఆయన చేసిన పోరాటం, త్యాగం ఎప్పటికీ నిలిచి ఉంటాయన్నారు. సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తి మార్గంలో నడుస్తూ, ఆ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారున. ఈకార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి బిసి సంక్షేమ అధికారి ఇ.కిరణ్మయి, కలెక్టరేట్ ఏవో సీహెచ్.నాగలక్ష్మి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నర్‌పేట ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు 126వ జయంతి జరిగింది. అల్లూరి చిత్రపటానికి గ్రేడ్–2 గ్రంథ పాలకురాలు జి.ఉమారాణి పూలమాల వేసి నివాళు లర్పించారు. విద్యార్థులకు, పాఠకులకు అల్లూరి గురించి వివరించారు.



ఉచిత ఇసుక విధానంపై క్రెడాయ్ హర్షం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

నిర్మాణ రంగానికి ఇసుక లభ్యతపై కొంత కాలంగా రాష్ట్రంలోని బిల్డర్లు, సామాన్యులు పడుతున్న అవస్థలపై క్రెడాయ్ (కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా–ఎపి) ఆధ్వర్యాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి నారా లోకేష్‌కు, మైనింగ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రాలు సమర్పించారు. మూడు రోజుల క్రితం వారిని వ్యక్తి గతంగా కలిసి ఇసుక కొరతపై వివరించారు. ఈ నేపథ్యంలోనే వారు తక్షణమే స్పందించి ఇసుక సరఫరాపై కొత్త విధానాన్ని తీసుకువచ్చారని క్రిడాయి ప్రతినిధులు పేర్కొన్నారు. అంతేకాక ఇసుకను ఉచితంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భగా సిఎం చంద్రబాబుకు, మంత్రులు లోకేష్, రవీంద్రకు క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, ప్రెసిడెంట్ వై.వి.రమణారావు, జనరల్ సెక్రెటరీ బాయన శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, క్రీడాయ్ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో నిరంతరం అందరికీ నాణ్యమైన ఇసుకను అంతరాయం లేకుండా సరఫరా చేసేలా చూడాలని కోరారు.

స్ఫూర్తిలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : అతి ప్రాచీనమైన చిత్రకళా ఔన్నత్యాన్ని కాపాడుకునేందుకు, చిత్రకళ ప్రాముఖ్యతను, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునే విధానాలను తెలియపరిచేందుకు నగరానికి చెందిన స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ –డైరెక్టర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్, అమరావతి వారు నిర్వహించే టెక్నికల్ గ్రేడ్ టిసిసి (టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు), టిటిసి (టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్) కోర్సులకు స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్‌లో శిక్షణ ఇస్తామని స్కూల్ డైరెక్టర్ జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అనుభవజ్ఞులైన గురువులచే ప్రత్యేక శిక్షణా తరగతులను ఆఫ్ లైన్, ఆన్ లైన్ విధానంలో నిర్వహిస్తామని తెలిపారు. చిత్రలేఖనంలో తర్ఫీదు పొందుతూ డ్రాయింగ్‌లో లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు (టిసిసి) హాజరుకావాలనుకునే వారు, అలాగే గుంటూరులో జరిగే టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ (టిటిసి) కోర్సులో సబ్జెక్టులకు సంబంధించిన ముందస్తు శిక్షణ పొందాలనుకునేవారు గాయిత్రి నగర్‌లో ఉన్న స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్‌లో గానీ లేదా 9985857599/ 9849355339 నెంబర్లలోగానీ సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకలాపాలు పూర్తిస్థాయిలో లక్ష్యాలకు అనుగుణంగా సాగాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన అధికారులను ఆదేశించారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అత్యంత నాణ్యతతో అందించడంపై ప్రత్యేకంగా దష్టిసారించాలన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ కార్యక్రమాలు, పథకాలు, సంస్థల ద్వారా స్త్రీ, శిశు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.

ప్రకటన

నా క్లైంటు యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, పాయకాపురం, రాధానగర్, డాక్టర్స్ కాలనీ, ఫ్లాట్ నెం.66పి రు కాపురస్తురాలు నీలాపు శ్రీనివాసరావు గారి భార్య నీలాపు మాధవి గారు సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది. యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, కుందావారి కండ్రిక ఆర్.యస్.నెం. 60/2రు, ప్లాటు నెం. 114 రు దాఖలా చ.గ.212.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును విజయవాడ, మధురా నగర్ కాపురస్తులు గౌరిపర్తి ఇమ్మానియేలు గారి భార్య గౌరిపర్తి లావణ్య గారి వలన ది.08-10-2021వ తేదీన క్రయమును పొంది, శ్రీ విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం.9403/2021రుగా విక్రయ దస్తావేజును రిజిష్టరు చేయించుకొని యున్నారు. అప్పటి లగాయతు సదరు ఆస్తిని వారు సర్వ హక్కులతో స్వాధీన పరచుకొని వారి స్వాధీన సర్వ సంపూర్ణ నిర్వివాద యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచూ యుండి యున్నంతలో సదరు పై తెలిపిన వారి తాలూకు స్థిరాస్తి యొక్క దస్తావేజులు ఫొటోస్టాట్ నిమిత్తం విజయవాడ, గాంధీనగర్ పరిసర ప్రాంతములలో వెళ్ళి వచ్చు చుండగా వారి తాలూకు స్థిరాస్తి యొక్క లింకు దస్తావేజులలో ది.29-08-2005వ తేదీన పెనుమెత్స ప్రసాద వర్మ గారికి వారి తండ్రిగారైన పెనుమెత్స శేషంరాజు గారి చే శ్రీ విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో నెం. 7950/ 2005 రుగా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దఖలు దస్తావేజు పోయినట్లుగా గ్రహించి యున్నారు. కావున సదరు నెం.7950/2005 రు ఒరిజినల్ దఖలు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ అప్పజెప్పగలరు. సదరు నెం. నెం. 7950/2005 రు దఖలు దస్తావేజును ఉపయోగించి ఎవరైనా యెట్టి అన్యాక్రాంతములు జరిపిననూ నా క్లయింటు తీసుకొను యావత్తు సివిల్, క్రిమినల్ చర్యలకు బధ్యులు కాగలరు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తి విషయమై ఎవరికైనా యెట్టి అభ్యంతరములు వున్న యెడల 10 రోజుల లోగా నాకు గానీ, నా క్లైంటునకు గాని లిఖిత పూర్వకముగా తెలియజేయగల నిర్ణయము. తరువాత వచ్చు ఆక్షేపణలు స్వీకరించబడవు.

షెడ్యూలు : యన్.టి.ఆర్. జిల్లా, నున్న సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ, కుందావారి కండ్రిక ఆర్.యస్.నెం. 60/2రు, ప్లాటు నెం.114 రు దాఖలా చ.గ.212.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:

తూర్పు : ప్లాటు నెం.115 రు దాఖలా ఆస్తి అ.49.8లు
దక్షిణము : అ.33.0లు వెడల్పు గల రోడ్డు అ.38.4లు
పడమర : అ.24.0లు వెడల్పు గల రోడ్డు అ.49.8లు
ఉత్తరము :ప్లాటు నెం.113రు దాఖలా ఆస్తి అ.38.4లు
యీ నాలుగు హద్దులమధ్య చ.గ.212.0లు లేక చ.మీ. 172.26ర్ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును.

TORLIKONDA RAMA KRISHNA
ADVOCATE
#7-134Vanugopalaswamy Temple street,
Nunna, VIJAYAWADA Rural,
Krishna Dist.
Ph No. 9849184404

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయినటువంటి గోరంట్ల సుప్రియ, భర్త : భాస్కర్, ఫ్లాట్ నెం. 32, కర్నాటి టవర్స్, విద్యాధరపురం, విజయవాడ నివాసం, ది. 26-6-2024వ తేదీన సుమారు ఉదయం 11-00 గం.ల సమయంలో గుంటూరుజిల్లా, నల్లపాడు గ్రామంలో ఉన్న తన ఆస్తి యొక్క లింకు డాక్యుమెంటు నెం. 11505/2011, తేది : 14-12-2011 గల ఒరిజినల్ డాక్యుమెంట్‌ను జిరాక్స్ తీసుకురావడం కోసం సంచిలో పెట్టుకుని విద్యాధరపురంలోని తన ఇంటి దగ్గరలో వున్న జిరాక్స్ షాపుకు వెళ్ళి, జిరాక్స్ తీయించుకొని, పైన తెలుపబడిన డాక్యుమెంటును ఒరిజినల్ మరియు జిరాక్స్ సంచిలో పెట్టుకొని తిరిగి ఇంటికి వచ్చినారు. తదుపరి సంచిలో చూడగా పైన తెలుపబడిన ఒరిజినల్ డాక్యుమెంటు కనపడలేదు. వెంటనే దారి వెంబడి మరియు జిరాక్స్ షాపులో విచారించగా ఎవరికీ కనపడలేదని తెలిపినారు. కావున పైన తెలుపబడిన డాక్యుమెంటు నెం. 11505/2011 తేది 14-12-2011, నల్లపాడు సబ్ రిజిస్ట్రారు గల డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటు యొక్కపైన తెలుపబడిన అడ్రస్సుకి గాని తెలుపగలరనిఇందుమూలంగా తెలియజేయుచున్నాము.

ఎం.పరమేశ్వరరావు,
అడ్వకేట్,
మాచవరం డౌన్, విజయవాడ-4.
సెల్ : 9390606066

మొదటిపేజీ తరువాయి



విద్యార్థులపై పోలీసు జులుం

నేతలు మాట్లాడుతూ నీట్, నెట్ పేపర్ లీకేజీలో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని తెలిపారు. గత ఐదేళ్లుగా 65 పేపర్ల లీకేజి జరిగిందన్నారు. బీహారు రాష్ట్రంలో 13 మందిని పోలీసులు అరెస్టయ్యారని పేర్కొన్నారు. ఈ లీకేజీల్లో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా కేంద్ర విద్యా శాఖ మంత్రి వారిపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. 'వన్ నేషన్, వన్ ఎగ్జామ్' అనే ముసుగులో కేంద్రం మొత్తం పరీక్షా వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎన్‌టిఎను రద్దు చేసి రాష్ట్రల పరిధిలో నీట్, నెట్‌ను పాత పద్ధతిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

రూ.2.46 కోట్ల అక్రమ సిగరెట్లు స్వాధీనం

ఉంది. ఇన్వాయిస్‌లలో సిగరెట్లు కాకుండా బీడీలుగా చూపి వాటి విలువ రూ.8 లక్షలుగా ప్రకటించారు. వీటికి చట్టపరమైన ఎటువంటి గుర్తులు లేవు. తయారు తేదీ, గడువు తేదీ వంటివి, రవాణా చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. కనీసం ఈ వే బిల్లులు కూడా వారి వద్ద అందుబాటులో లేవు. దీంతో సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం (సిఒటిపిఎ) – 2003ను అనుసరించి సిగరెట్లు అక్రమ రవాణాగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గుంటూరు సెంట్రల్ జిఎస్‌టి కమిషనరేట్ పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.2.73 కోట్ల విలువైన 57 లక్షల సిగరెట్ స్టిక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సెంట్రల్ జిఎస్‌టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి నేతృత్వంలో జాయింట్ కమిషనర్ ఉపేంద్ర కుమార్ ధృవ్, అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్, సూపరింటెండెంట్ ఆప్.పి.పి.కుమార్, ఇన్‌స్పెక్టర్లు మాధవ్, రాహుల్ సాయి, సౌరవ్ టిగ్గా తదితరులు ఈ దాడుల్లో పాల్గొన్నారు.

న్యాయం చేయండి

అనుమానం వ్యక్తం చేశారు. కరిష్మా మతిపై తమకు న్యాయం చేసే వరకూ మతదేహాన్ని తీసుకెళ్లేది లేదని మదర్సా వద్ద తాము ఆందోళన చేసినప్పుడు పోలీసులు బలవంతంగా విరమింపజేశారని వివరించారు. బాలిక శరీరంపైనా గాయాలు కనిపిస్తున్నాయని, మతి చెందాకే ఆమెను ఆస్పత్రికి తేవడం వెనుక కారణాలేంటో తేల్చాలని వినతిపత్రం అందించారు. దీనిపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి సూమోటోగా కేసును స్వీకరించామని, కరిష్మా మతికి గల కారణాలను త్వరలోనే నిగ్గుతేల్చాలని డిజిపికి సైతం లేఖ రాశామని తెలిపారు. ఈకేసును సున్నితమైన అంశంగా భావించి లోత్తైన విచారణ చేయించాలని లేఖలో కోరినట్లు తెలిపారు. పోలీసులు విచారణ జరిపి బాధితురాలి తల్లిదండ్రుల అనుమానాలను నివత్తి చేస్తుందని తెలిపారు. ఈఘటన వెనుక ఎంతటి పెద్దల హస్తం ఉన్నా ఉపేక్షించబోమని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో కరిష్మా తండ్రి షేక్ మహబూబ్ సుభానీ, షబ్నం, మీరాబీ, కరిముల్లా ఉన్నారు.

8 నుండి ఉచితంగా ఇసుక

పూడిక రూపంలో ఉన్న ఇసుక పాయింట్లను కూడా గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్లు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ డీవీ రమణ, డీపీవో ఎన్‌వీ శివప్రసాద్ యాదవ్, గ్రౌండ్ వాటర్ డీడీ బి.నాగరాజు, డీటీసీ ఎం.పురేంధ్ర, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, వివిధ మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

వివిధ స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉన్న ఇసుక (క్యూబిక్ మీటర్లు)

1.పెండ్యాల (కంచికచర్ల మండలం) : 19,781
2.మాగల్లు (నందిగామ మండలం) : 36,366
3.కొడవటికల్లు (చందర్లపాడు మండలం) : 9,713
4. అల్లూరుపాడు (వత్సవాయి మండలం) : 3,040
5.అనుమంచిపల్లి (జగ్గయ్యపేట మండలం) : 56,820
6.పోలంపల్లి (వత్సవాయి మండలం) : 922
7.కీసర (కంచికచర్ల మండలం) : 1,49,703
8.మొగులూరు (కంచికచర్ల మండలం) : 93,243

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 15వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, నూజివీడు

ఓ.యస్.నెం.56/2017

బిట్వీన్ :
కొల్లిపర అనీల్ కుమార్ ...వాది
మరియు
కాకరాల లీలా కృష్ణ ప్రసాద్ మరియు 3 యితరులు ...ప్రతివాదులు

టు :
4వ ప్రతివాది :
ముద్దరబోయిన లక్ష్మీ పార్వతి, భర్త శ్రీనివాసరావు, వయస్సు 40 సం॥లు, నివాసం. ఫ్లాట్ నెం.401, హిల్ వ్యూ రెసిడెన్సీ, జయప్రకాష్‌నగర్, 2వ లైను, యల్.ఐ.సి.కాలనీ, విజయవాడ, కృష్ణాజిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్.జిల్లా.

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీరు పైన పేర్కొనిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గాను **ది.15-07-2024వ తేదీన వాయిదా వున్నది. సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించదురు.

నెక్కళపు మాధవరావు
నూజివీడు, న్యాయవాది.
ది.03-07-2024 సెల్: 9885641484

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

I.P. No. 44 / 2022

Between
Shaik Abdul Majeed .... పిటీషనర్
ఎదిరి
Eedara Syam Prasad and others
.... రెస్పాండెంట్స్

To,
R10: G.Siva Rama Rao, S/o Not known, C/o Shanmukha Electronics, No.29, Gopala Krishnaiah Street, Governorpet, Vijayawada

పై నెంబరు ఐ.పి. పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ. ది. 26-7-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 26-7-2024

గ్రంధి జయరామకృష్ణ
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి.
సెల్ : 94409 89840

భావితరాలకు అల్లూరి స్ఫూర్తి



కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : అల్లూరి సీతారామరాజు గొప్ప స్వాతంత్ర సమరయోధుడు అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ విసి హాల్లో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, అధికారులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తెల్లదొరల శ్రమ దోపిడి, అన్యాయాన్ని ఎదిరించి, పోరాడే పోరాట పటిమ స్ఫూర్తిని గిరిజనుల్లో రగిలించిన విప్లవ యోధుడనీ, తద్వారా దేశ స్వాతంత్ర సంగ్రామంలో పోరాట స్ఫూర్తిని నింపిన మహనీయుడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, జిల్లా ట్రెజరీ డిడి రవికుమార్, జెడ్పి సీఈవో ఆనంద్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు, సర్వే ఏడి మనీషా త్రిపాటి ఉద్యోగులు పాల్గొన్నారు.

భావితరాలకు ఆదర్శప్రాయుడు,స్వాతంత్ర సమరయోధుడుబి మన్యం దొర అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి కొనియాడారు. అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూల మాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీడి ప్రసాద్, ఏ ఆర్ డి ఎస్ పి వెంకటేశ్వరరావు , ఎస్బి ఇన్స్పెక్టర్ రంగనాథ్, ఆర్ఐలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ :** కష్ణా విశ్వవిద్యాలయం లో విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్‌బాబు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా కిరణ్ కుమార్, సి డి సి డీన్ డా రామశేఖర్ రెడ్డి, ఫార్మసీ కళాశాల హెడ్ ఆఫ్ ది డిపార్మెంట్ ఆచార్య మారుతి, పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య తెలుగు వారు కావటం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయం అని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి అన్నారు. గురువారం చల్లపల్లిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. జడ్పీ హైస్కూల్ ఆవరణలోని పింగళి వెంకయ్య విగ్రహానికి ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ కష్ణకుమారి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, బీజేపీ మండల అధ్యక్షులు పిండి రేవతి, జనసేన పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి రావి చంద్రశేఖర్ (చిట్టి), అడపా రవి, గ్రామ ప్రముఖులు పైడిపాముల రాజేంద్ర పాల్గొన్నారు. అలాగే స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆవరణలో ఉన్న పింగళి వెంకయ్య విగ్రహానికి తాసిల్దార్ బి సుమతి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీటీ కుమార్, ఇంచార్జి ఆర్ఐ కష్ణమోహన్, జూనియర్ అసిస్టెంట్లు ఉదయ్, యోచిత, వీఆర్ఓలు అమలేశ్వరరావు, ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు ఆర్డీవో కార్యాలయంలో గురువారం అల్లూరి చిత్రపటానికి ఆర్డీవో డి.రాజు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసి ల్దార్ కార్యాలయంలో అల్లూరి జయంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి తహసిల్దార్ గురుమూర్తిరెడ్డి, సిబ్బంది పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రధాన సెంటర్లో వంగ వీటి శ్రీనివాసప్రసాద్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడెప్రసాద్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ తదితరులు అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నగర పంచాయతీ కార్యాలయంలో అల్లూరి జయంతి నిర్వహించారు. చైర్మన్ సత్యనారా యణ, కమిషనర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎస్‌పి



కృష్ణాయూనివర్శిటీలో....



ఉయ్యూరులో...




చల్లపల్లి మండలంలో...



రేషన్‌షాపును తనిఖీ చేస్తున్న అధికారులు

పెదపట్నంలో రేషన్ షాపుకు సీలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పౌరసరఫరాల శాఖ అధికారి ఆదేశాల మేరకు మచిలీపట్నం మండలం పెద్దపట్నం గ్రామం లోని రేషన్ షాప్ నంబరు 637001 ను సీజ్ చేసినట్లు డిప్యూటీ తహశీల్దార్ కె శుభాన్‌బి తెలిపారు. రేషన్‌షాపులో బియ్యం, బెల్లం, ఇతర సరుకులు షాపుకి అప్పగించిన అలాట్మెంట్ కంటే తక్కువగా ఉన్నవి కావున ఆ షాపును సీజ్ చేశామన్నారు. కానూరు గ్రామానికి సంబంధించిన రేషన్ షాపుకు అదనపు బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ఈ తనిఖీలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం యాకూబ్ ,గ్రామ రెవెన్యూ అధికారి ఎల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఏసుబాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఏసుబాబుకు నివాళి

ప్రజాశకి-ఉంగుటూరు : మండలంలోని వెల్దిపాడు గ్రామంలో గురువారం పార్టీ సభ్యులు వల్లూరు ఏసు బాబు చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు పిల్లి రాజారావు, వంగపండు సింహాచలం, మండల పార్టీ నాయకులు షేక్ మహమ్మద్ గాలిబ్, పులి శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బచ్చుల అర్జునుడుకు నివాళి

ప్రజాశక్తి-గన్నవరం : తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు 65వ జయంతి వేడుకలను గురువారం గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బచ్చుల అర్జునుడు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయనతో కలసి పనిచేసిన టిడిపి సీనియర్ నాయకులను శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మోదుగుమూడి సత్యనారాయణ, మేడేపల్లి రమ, బోడపాటి రవి కుమార్, పరచూరి నరేష్, తాటిపాముల నాగయ్య, కొండపల్లి వెంకటేశ్వరరావు, బుస్సే నాగప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్, ఫిరోజ్, అడుసుమిల్లి నవీన్, కాట్రగడ్డ అరుణ, దేవినేని సులోచన తదితరులు పాల్గొన్నారు.



అర్జునుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని చంద్రాల గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామస్తులు అడుసుమల్లి శంకరబాబు సతీమణి అడుసుమిల్లి శ్రీదేవి జ్ఞాపకార్థం గురువారం సుమారు 5 వేల రూపాయలు విలువ గల నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ ను మండల విద్యాశాఖ అధికారి- 2 జి.గోపాల్‌రావు చేతులమీదుగా 49 మంది విద్యా ర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం ఆరోగ్యం, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చంద్రబాబు నాయుడుతోనే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు ప్రభుత్వం ఒకటవ తేదీనే జీతాలు అందించిన సందర్భంగా పురిటిగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు ఇతర విద్యాసామాగ్రిని సురేష్ బాబు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానంతో ప్రాణదానం : ఎస్ఐ

ప్రజాశక్తి-కోడూరు : ప్రపంచంలో కృత్రిమంగా తయారు చేయలేని ఏకైక వస్తువు రక్తం మాత్రమేనని కావున ప్రతి ఒక్కరం రక్తదానం చేసి ప్రాణదాతలు అవుదామని కోడూరు ఎస్సై పి.శిరీష అన్నారు. లయన్స్ క్లబ్ కోడూరు శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం కోడూరులోని శ్రీ దాన శక్తి ఆర్యవైశ్య ప్రార్ధన మందిరంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడూరు ఎస్సై పి.శిరీష పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. చిగురుపాటి మంజువాణి లయన్స్ బ్లడ్ బ్యాంక్ విజయవాడ వారి సహకారంతో కోడూరులో జరిగిన రక్తదాన శిబిరానికి 72 మంది విచ్చేసి రక్తదానం చేశారు. లయన్స్ క్లబ్ కోడూరు మండలం అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు ఏర్పాట్లను పర్యవేక్షించి 8వసారి రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రముఖులు యసం చిట్టిబాబు, గుడివాడ శేషుబాబు, బచ్చు వెంకట్నాథ్, గాజుల శంకర్రావు, గుడివాడ శివరావు, ఆవుల బసవయ్య, మర్రే గంగయ్య, కోట రాంబాబు, పూతబోయిన కరుణకుమార్, ముద్దినేని చందర్రావు, పాలడుగు ఆనందరావు, కొండవీటి సునీత, దామోదర్ రావు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

టెట్, డిఎస్‌సి పరీక్షలు ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : టెట్, డిఎస్సీ పరీక్షల నిర్వహణకు 90రోజుల గడువు ఇవ్వాలని విద్యాశాఖాధికారులకు ఆదేశాలు ఇచ్చిన విద్యాశాఖామంత్రి లోకేష్‌కు హిందీసేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.గైబువల్లి ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టెట్, డిఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించడం వలన ఒకే క్యాటగిరికి చెందిన అభ్యర్థులకు వేరువేరుగా ప్రశ్నాపత్రాలు వస్తాయని, పరీక్షలు నిర్వహణ దాదాపు 15 రోజులు పడుతుందని పేర్కొన్నారు. ఒకే క్యాటగిరి, ఒకే సబ్జెక్టునకు పరీక్షలు రాసే టెట్, డిఎస్సీ అభ్యర్థులకు సమాన న్యాయం జరగాలంటే ఆఫ్‌లైన్ పరీక్ష నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖామంత్రి లోకేష్‌కి హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి విన్నవించారు.

శ్రీ వాహిని విద్యార్థినులకు టెక్నికల్ స్కాలర్‌షిప్

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థినులు తటవర్తి లక్ష్మీ బృందావని, కొత్తపల్లి సౌమ్యలకు ఏఐసీటీఈ బాలికల విద్యార్థుల ప్రగతి స్కాలర్షిప్ పథకం టెక్నికల్ డిగ్రీకి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు గురువారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థినులను ప్రిన్సిపల్‌తో పాటు కళాశాల ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు, కోశాధికారి ముత్యాల కిషోర్‌బాబు అభినందించారు.



శాంసంగ్ గెలాక్సీ రిజర్వేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: శాంసంగ్ గెలాక్సీ జెడ్ సిరీస్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ ముందస్తు రిజర్వేషన్‌ను ప్రారంభించినట్లు శాంసంగ్ స్టోర్ మేనేజర్ కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీన గ్లోబల్ ఈవెంట్‌లో గెలాక్సీ జెడ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయనున్నట్లు తెలిపారు. దీనికోసం ఇప్పటికే ముందస్తు రిజర్వేషన్లను ప్రారంభించినట్లు తెలిపారు. ముందుగా రిజర్వే చేసుకోవడం ద్వారా యాక్సెస్, ప్రత్యేక ఆఫర్లనుకూడా పొందవచ్చని తెలిఆరు. అన్ని ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్‌లలో రు. 2వేలు చెల్లించడం ద్వారా ముందస్తుగా రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ముందస్తుగా రిజర్వేషన్ చేసుకుని కొనుగోలు చేసిన వినియోగదారులు రు. 7వేల వరకు విలువైన ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు.

రైతులకు గోద్రెజ్ ఆగ్రోవెట్ అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గోద్రెజ్ ఆగ్రోవెట్ రైతులకు అనేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుందని సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి ఎం.ఎస్.రాజు తెలిపారు. నగరంలోని గోద్రెజ్ ఆగ్రోవెట్ కార్యాలయంలో గురువారం ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కజొన్న, వరికి సంబంధించి ప్రస్తుతం ఉన్న హైబ్రీడ్ విత్తనాలు ఫోర్ట్‌ఫోలియోను మరింత పటిష్ఠం చేస్తూ కంపెనీ మొక్కజొన్నలో నూతన ఉత్పత్తులను తీసుకువస్తుందన్నారు. వాతావరణంలో వచ్చే ప్రతికూల పరిస్థితులను కూడా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నూతన ఉత్పత్తులను ఆవిష్కరించినట్లు తెలిపారు.

ధనేకుల కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

265 మందికి ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-ఎద్యుకేషన్: ధనేకుల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో తమ విద్యార్థులు 265 మంది విద్యార్థులు వివిధ కార్పొరేట్ సంస్థలలో ఉపాధి అవకాశాలు పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కడియాల తెలిపారు. గురువారం కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు బిటెక్, మొదటి సంవత్సరం నుండి నూతన సాంకేతిక మార్పులకు అనుగుణంగా టెక్నికల్ స్కిల్స్, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ నందు నిరంతరం శిక్షణ ఇస్తూ, సమగ్ర కెరర్ మార్గదర్శనం, ప్రీ ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం 30కిపైగా బహుళ జాతి కంపెనీలు అయిన జనరల్ ఎలక్ట్రిక్, సీమెన్స్, గమేషా, టిసిఎస్, సహ్యాద్రి ఇండస్ట్రీస్, విడాల్ ఇంటర్నేషనల్, యాక్సెన్చర్, థాయస్ గ్రూప్, వంటి కంపెనీలలో తమ విద్యార్థులు ఉపాధి పొందారని తెలిపారు. తమ విద్యార్థులను ప్రముఖ టెక్ సంస్థ ఉత్తమ ప్యాకేజీ రూ.9 లక్షలు వార్షిక జీతంతో ఎంపికచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డి.కె.ఆర్.కె. రవి ప్రసాద్, ఛైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, సెక్రటరీ భవానీ ప్రసాద్, విద్యార్థులను అభినందించారు.





విజయవాడ విద్యార్థి సంఘాల నాయకుల నిరసన, అరెస్టు



ఎ.కొండూరులో...



తిరువూరులో...

విద్యాసంస్థల బంద్ విజయవంతం

విజయవాడలో విద్యార్థులు, నేతల అక్రమ అరెస్టు

ప్రజాశక్తి-ఎద్యుకేషన్: నీట్ ప్రవేశ పరీక్ష లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ విద్యార్థి సంఘాల గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. బంద్‌లో భాగంగా విజయవాడ మొగల్‌రాజపురంలోని సిద్దార్ధ కళాశాల ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ, పిడిఎస్‌యు, ఎఐఎస్‌ఎఫ్, పిడిఎస్‌యు, ఎఐఎస్‌ఎ, ఎన్‌ఎస్‌యుఐ, పిడిఎస్‌ఒ ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి విద్యార్థులను, నాయకులను విచక్షణారహితంగా ఈడ్చుకెళ్లి వ్యానులో ఎక్కించారు. అక్రమంగా అరెస్టు చేసి మాచవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విద్యార్థి సంఘ నేతలపై 170 బిఎన్‌ఎస్ అనే కొత్త చట్టం కింద కేసులు నమోదు చేశారు. సాయంత్రానికి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నీట్, నెట్ పేపర్ లీకేజీలో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారన్నారు. ఐదేళ్లుగా 65 పేపర్ లీకేజీలు జరిగినా పరీక్షలు నిర్వహించే ఎన్‌టిఎ సంస్థపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు, ఆడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎన్‌టిఎను రద్దు చేసి రాష్ట్రాల పరిధిలో నీట్, నెట్ పాత పద్దతిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు ఎం.రామకృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.వెంకటేశ్వరరావు, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయి కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భూషన్, ఐసా జిల్లా కార్యదర్శి మహేష్, శివ నాయక్, ఎస్‌ఎఫ్‌ఐ సిటీ కార్యదర్శి కుమారస్వామి పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామలో పలు ప్రైవేటు, కార్పోరేట్, ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థి సంఘ నాయకులు మూయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్, షేక్ హసన్,షేక్ కాజు, వెంకటేష్, అశోక్, గోపి, ప్రేమ్ పాల్గొన్నారు. **చందర్లపాడు:** చందర్లపాడులో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నందిగామ మండల అధ్యక్షుడు పాటి రవికుమార్, మాదిరాజు ప్రసాద్, చెరుకూరి హరికృష్ణ, షేక్ ఇస్మాయిల్, దినేష్, గౌతమ్ పాల్గొన్నారు. **మైలవరం:** ప్రైవేట్ పాఠశాలలు ముందుగానే సెలవు ప్రకటించాయి. ప్రభుత్వ పాఠశాలలు తెరిసి ఉండటంతో ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు వెళ్లి పాఠశాలను మూయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి ఎం చరణ్, సాయి, మధు పాల్గొన్నారు. **వీరులపాడు:** జుజ్జూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో తరగతులు బహిష్కరించారు. **తిరువూరు:** అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాలయాల్లో బంద్ పాటించారు. ఈ కార్యక్రమం లో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు చెరుకు మోహన్‌కృష్ణ, నరసింహారావు, ప్రసాద్, వరుణ్ తేజ, ప్రవీణ్‌కుమార్, భాను ప్రకాష్, సాయి పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మూసివేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్‌నాయక్, టి.కుసుమంత్, చెన్నారావు, గోపినాయక్, కార్తీక్ సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విస్సన్నపేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుమార్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, నాయకులు గోపీనాయక్, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం, రైతు సంఘం మండల నాయకులు పులిబళ్ల ఏడుకొండలు పాల్గొన్నారు. **కంచికచర్ల:** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ఎస్‌ఎఫ్‌ఐ మండల కన్వీనర్ షేక్ జాహిదా, కంచికచర్ల మండల అధ్యక్షుడు మాధవ్ మూసివేయించారు. **జగ్గయ్యపేట:** పట్టణం, మండలంలోని విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలతో పాటు కళాశాలలు, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సైతం బంద్ పాటించాయి. ఈ కార్యక్రమంలో షేక్ రిహాన్, షేక్ రేహమత్, బాలు, తేజ, రవి తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం జెడ్పి హైస్కూల్ విద్యార్థులను నాయకులు బయటకు పంపించి వేశారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న మూడు సంవత్సరముల పాప ధన్విత తన ప్రాణాల కోసం పోరాడుతూ ఉంది. మధురానగర్‌కు చెందిన తల్లిదండ్రులు ప్రసాద్ మరియు సునీత ఇప్పటికి చాలా ఖర్చు చేసి ఉన్నారు. సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించడం జరిగింది. ఈ నేపథ్యంలో దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరఫున రూ. 15 వేలు ఆర్థిక సహాయం గ్రూప్ సభ్యులు సాయిరాం ప్లాస్టిక్స్ గోవింద్ రాజులు గురువారం హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ నందు చికిత్స పొందుతూ ఉన్న పాప దగ్గరకు వెళ్లి సహాయం అందించారు.

పిల్లలకు బ్యాగ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-ఎద్యుకేషన్: కిసు లెదర్ ఆర్టిసాన్స్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ ఆటోనగర్ గేటు దగ్గర ఉన్న వైఎస్‌టి లెదర్ షోరూమ్ నందు చెప్పులు కుట్టుకునీ జీవించు వారి పిల్లలకు లిడ్ క్యాప్ వీసి, ఎండి టి.డోలా శంకర్ చేతుల మీదగా 45 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రిని గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌టి షోరూమ్ ఎండి ఆనంద్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

సప్లయ్ ఛానల్‌ను ఆధునీకరించాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ: అనాసాగరం శనగపాడు సప్లయ్ ఛానల్ ఆదునీకరించాలని కోరుతూ సిపిఎం నాయకులు, అనాసాగరం గ్రామ రైతు నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, చలమల కృష్ణ నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శనగపాడు సప్లయ్ ఛానల్ కింద రెండు వేల యకరాలు మాగాణి సాగు వుందని తెలిపారు. పంటలకు నీరు లేక కనీసం నారుమడులు వేసుకోలేని దుస్థితి నెలకొందని తెలిపారు. కాలవ పూర్తిగా పిచ్చి చెట్లు, కంప పెరిగాయని తెలిపారు. మునేరు లో వున్న అరకొర నీరు కాలువకు అందటం లేదన్నారు. ఖరీఫ్ లో రైతులు పంటలు పండించుకోవటానికి కాలువకు మరమ్మతులు చేసి సాగు నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షుడు ఏచూరి రాము, కార్యదర్శి కాసర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఆభరణం బహూకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు సత్యనారాయణ పురం, విజయవాడకు చెందిన వంశీకష్ణ మరియు కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారికి అలంకరణ నిమిత్తం కానుకగా 120 గ్రాములు బరువు గల బంగారు చైన్ మరియు 2 సూత్రములను ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్. రామారావుని గురువారం కలిసి దేవస్థానమునకు అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి శ్రీ అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్

మంచినీటి సమస్యలు పరిష్కారం కోరుతూ సర్కిల్ ఆఫీస్ వద్ద సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ వైయస్సార్ కాలనీ 150, 151 బ్లాక్ నందు మంచినీరు అందకపోవడం వలన పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన స్పందించని పరిస్థితుల్లో ఈరోజు ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కష్ణానది విజయవాడ నగరానికి పక్కనే ఉన్న వైఎస్సార్ కాలనీ ప్రజలకు సక్రమంగా మంచినీరు అందక ఇబ్బందులు పడుతున్నారని , కాలనీ ప్రజలకు ఒక పూట మాత్రమే మంచినీరు ఇస్తున్నారని కావున ప్రజల యొక్క మంచినీటి ఇబ్బందుల్ని అధికారులు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వాటర్ పైప్లైన్లు వేసేందుకు ప్రజల నుండి



డబ్బులు వసూలు చేయడం నిలువుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి సభ్యులు కే.సూరిబాబు, పి వెంకటేశ్వరరావు కాలనీ నాయకులు కె రవి, లక్ష్మి సుజాత దుర్గా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాటర్ సప్లై డిఇ రజాక్‌కి వినతిపత్రం అందజేశారు.

ఇటుక బట్టీలు సీజ్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

మూలపాడు కృష్ణానది పరివాహక ఎస్సీ ఎస్టీ లంక భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల నిర్వహణపై విజిలెన్స్ అధికారులు వైసీపీ నేతలు నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు నిర్వహణపై జిల్లా విజిలెన్స్ రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ శ్రీదేవి భర్త గరికిపాటి రాంబాబు, మూలపాడు ఎంపీటీసీ భర్త గొట్టుముక్కల పోతురాజు ఇటుక బట్టీలను అధికారులు గురువారం సీజ్ చేశారు.

విద్యాసంస్థలు బంద్ విజయవంతం



ప్రజాశక్తి - గుడివాడ : జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్తల బంద్ విజయవంతమైంది. బంద్ వియవంతం చేయడానికి మద్దతు తెలిపిన ప్రైవేట్ అండ్ కార్పొరేట్ ప్రభుత్వం అండ్ ఎయిడెడ్ విద్యా సంస్థలకు, కళాశాలకు కృష్ణా జిల్లా కమిటీ నుండి ప్రత్యేక కతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నానని కష్ణా జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎస్.సమరం పేర్కొన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ అవడంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా దర్యాప్తు చేయాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా బాధిత విద్యార్థులు ఎంతమంది ఉన్నారో వారందరికీ న్యాయం చేయాలని దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఇప్పటికైనా పాఠశాల విలీనాన్ని ఆపాలని, అదేవిధంగా న్యూ ఎడ్యుకేషన్ పాలసీని రద్దు చేయాలన్నారు. గుడివాడ మండల కార్యదర్శి ఎస్ సమీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ సాదిక్, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య , మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, వంగవీటి మోహన రంగాల జయంతిని పురస్కరించుకొని గురువారం నిమ్మలతోటలోని సీయోను వద్ధాశ్రమంలో పినిశెట్టి నిరంజన్ అండ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వద్ధులకు అన్నదానం చేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, జనసేన పార్టీ నాయకులు పసుపులేటి రవికుమార్, అడపా రవి, బీ.సాంబశివరావు, జీ.రాజశేఖర్, సూదాని అనీల్ తదితరులు పాల్గొన్నారు.

జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని చిట్టూర్పు గ్రామంలో మహిళల ఆర్థిక స్వావలంబనకు జ్యూట్ బ్యాగులు (నారసంచులు) తయారీ శిక్షణా కేంద్రంను చల్లపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి. వెంకట్రావు, సర్పంచి గూడ పాటి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ గుత్తికొండ రాజ్యలక్ష్మి, గురువారం ప్రారంభించారు. చల్లపల్లి యూనియన్ బ్యాంక్, మచిలీపట్నం పట్టాభి మెమోరియల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణా కేంద్రంను నిర్వహిస్తున్నారు. వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల లోపు 35 మంది మహిళలకు రెండు వారాలపాటు జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే మరో 30 మంది మహిళలకు మరో రెండు వారాలు పాటు జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రశంసా పత్రాలుపంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జ్యూట్ బ్యాగుల లఘు పరిశ్రమలు నిర్వహించుకునే ఆసక్తి ఉన్న మహిళలకు బ్యాంకు నుంచి రుణ సదుపాయం కలగజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాభి మెమోరియల్ ప్రతినిధి గోపీనాథ్ తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు గుత్తికొండ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సూర్యావతి ఆదర్శం



పెనమలూరు మండలంలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : మహిళ వంటగదికి పరిమితం కాదని మహిళ అన్ని రంగాల్లో ముందు ఉండాలని మహిళా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన మానికొండ సూర్యవతి నేటి మహిళలకు ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరు శివ నాగేంద్రం అన్నారు. గురువారం ఉయ్యూరు పట్టణంలో ఐదో వార్డులో మానికొండ సూర్యవతి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి శివ నాగేంద్రం, నాయకురాలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ నాగేంద్ర మాట్లాడుతూ సమాజంలో మహిళలను బానిసలుగా చూసే పరిస్థితులలో మానికొండ సూర్యవతి మహిళా సంఘం ఐద్వాను ఏర్పాటు చేసి మహిళ హక్కుల గురించి పలు ఉద్యమాలు చేశారని అన్నారు.ో ఐద్వా జిల్లా నాయకురాలు బి కీర్తి,నాగమణి, ప్రశాంతి, భూలక్ష్మి వీరమ్మ, సిఐటియు నాయకులు బి .రాజేష్ పాల్గొన్నారు. అలాగే నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, జిల్లా మహిళా సంఘం నిర్మాతలలో ఒకరైన మానికొండ సూర్యావతి వర్ధంతి నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, మోహనరావు పులమల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం మానికొండ సూర్యావతి చిత్రపటానికి సంఘం జిల్లా కమిటీ సభ్యులు కీర్తి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి పవన్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీర వేంకటేశ్వర రావు, బండి ఆదిశేషు, చంద్ర శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మోజేషు, ప్రభుదాసు, వేంకటేశ్వర రావు, కరుణాకర రావు, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** మహిళా ఉద్యమ నేత మానికొండ సూర్యావతి వర్ధంతి గురువారం మహిళా సంఘం ఆధ్వర్యంలో గన్నవరం గౌడపేటలో జరిగింది. మహిళా సంఘం నాయ కులు సిహెచ్. వి.లక్ష్మి, మహిళలు జయ కుమారి, కపావతి, దీవనమ్మ, సామ్రాజ్యం, సుబ్బులు, లేఖ్య, వైష్ణవి లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** మాణికొండ సూర్యవతి వర్ధంతి మా గుడివాడ మండలం మందపాడు వార్డులో నిర్వహించారు. గురువారం మానికొండ సూర్యవతి చిత్రపటానికి కామ్రేడ్ డి ఆదిలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు పి రజిని మాట్లాడుతూ నేటి మహిళలకు ఆమె స్ఫూర్తిదాయకంగా ఉన్నారని ఆమె నడిచిన మార్గంలో నేటి మహిళలు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె కమల, వై కోటేశ్వరమ్మ, కె ధనలక్ష్మి, ఎస్ భవాని, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండల కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న మానికొండ సూర్యావతి కార్యాలయంలో గురువారం మండల పార్టీ ఆధ్వర్యంలో సూర్యావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు టి వి లక్ష్మణస్వామి, మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పిల్లి రాజారావు, మండల పార్టీ నాయకులు షేక్ మహమ్మద్ గాలిబ్, ఉంగుటూరు మాజీ సర్పంచ్ సంపంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** తాడిగడప మున్సిపాలిటీలో యనమలకుదురు వివిఎల్ భవనంలో, తాడిగడప మానికొండ సుబ్బారావు అండ్ సూర్యవతి కార్మికుల కార్యాలయంలో సూర్యవతి గారి 31వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మానికొండ సూర్యవతి చిత్రపటానికి .ఎస్ కే వలెమ్మ సిహెచ్ కోటేశ్వరమ్మ పూలమాలేసి నివాళులు అర్పించారు. అలాగే పెనమ లూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరు పాత లక్ష్మి మాట్లాడారు. పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మీ, పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘంఅధ్యక్షురాలు ఎస్కె ఓలమ్మ, పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం నాయకురాలు జయలక్ష్మి, ప్రజానాట్యమండలి నాయకులు పాపారావు, త్రిమూర్తులు సిఐటియు నాయకులు త్రిమూర్తులు, మహిళా సంఘం నాయకురాలు విసం రవణమ్మ, రంగనాయకమ్మ, దిశ రివణమ్మ, ఫాతిమా. రమ్యకష్ణ. సిహెచ్ లావణ్య, ఉప్పడ ఈశ్వరి పాల్గొన్నారు.



గుడివాడలో...



గన్నవరంలో...



ఉంగుటూరులో..



ఉయ్యూరులో...



ఉయ్యూరులో...

9న గాంధీ క్షేత్రంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈ నెల 9వ తేదీన గాంధీ క్షేత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సహకారంతో అంజన ఫౌండేషన్ గ్రామీణ యువజన వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా మొదటి ఉద్యోగాల సంబరం నిర్వహించనున్నట్లుగా యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రావు అంజన ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు అపోలో ఫార్మసీ లిమిటెడ్, టాటా టెక్నాలజీస్, స్నైందేర్ ఎలక్ట్రానిక్ ప్రైవేట్ లిమిటెడ్, సుప్రజత్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, మదర్ సన్ సుమీ సిస్టమ్స్, ఆంపినల్ హాసియో, రిలయన్స్ డిజిటల్ కంపెనీలో 800కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు వివరించారు. 10వ తరగతి, ఇంటర్, డిప్లమో పూర్తిచేసిన యువతి యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల నిరుద్యోగ యువకులు ఈ నెల తొమ్మిదో తేదీ ఉదయం 10 గంటలకు అవనిగడ్డ గాంధీ క్షేత్రానికి చేరుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9290689808 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.



వినతి పత్రం అందజేస్తున్న టిడ్కో కాలనీ వాసులు

టిడ్కో కాలనీ అభివృద్ధికి నిధులివ్వాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : టిడ్కో కాలనీ అభివద్ధికి నిధులివ్వాలని మునిసిపల్ కమిషనర్ బాల సుబ్రమణ్యంకు టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ కార్యదర్శి సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు బసవ అరుణ సభ్యులు మాట్లాడుతూ రూ.800 కోట్లతో టిడ్కో కాలనీలో 8900 అపార్ట్‌మెంట్స్ నిర్మించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం మౌలిక వసతులకు రూ.50 కోట్లు కూడా కేటాయించక పోవటం పట్ల నిరసన వ్యక్తం చేశారు. మొత్తం 8900 లబ్దిదారుల్లో 2000 వేల మంది ఇప్పటికే నివాసం వుంటున్నారని కమీషనర్‌కి తెలిపారు. వీరికి ప్రభుత్వం కనీసం స్కూల్, హాస్పిటల్ , 1000 మంది పట్టే స్కిల్ డెవలపమెంట్ సెంటర్, కళ్యాణమంటపం గానీ , పిల్లలు ఆడుకోవడానికి పార్కులు గానీ, మొక్కలు నాటడం గానీ, సెల్ సిగ్నల్స్‌కు టవర్ గానీ, ఉప్పునీటి బోర్లు గానీ, పోలీస్టేషన్ గానీ తదితర ఏ ఒక్క సౌకర్యం కూడా లేదని వెంటనే యుద్ధ ప్రతిపదికన నిధులు మంజూరు చేసి అభివద్ధి చేయాలని విజ్ఞప్తి చేసారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమీషనర్ వెంటనే ఎస్టిమేషన్‌లను వేయించి పై అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సయ్యద్ గౌస్, అధ్యక్షురాలు ఆర్.సంగమ్మ, సహాయ కార్యదర్శి ఎండి గౌస్, దుర్గ, అప్పలనాయుడు, సయ్యద్ నూరిన్నీసా తదితరులు పాల్గొన్నారు

కొండాలమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఎలక్షన్ కమిషన్ అబ్జర్వర్ ప్రవీణ్ మోహన్‌దాస్ చవాన్ వేమవరం గ్రామంలో ప్రసిద్ధ గాంచిన శ్రీ కొండలమ్మ అమ్మవారి ని గురువారం దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు మోహన్ దాస్ చవాన్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి శేష వస్త్రం, చిత్రపటం, అందించారు. దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.

సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం : వేమూరి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు త్వరితగతిన పరిష్కరించబడతాయని ఎన్టీఆర్ జిల్లా సీనియర్



సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేమూరి బాబురావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టిసి పెన్షనర్స్ కార్యాలయంలో జగ్గయ్యపేట సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాబురావు వృద్ధుల సంక్షేమ చట్టాలు, పేరెంట్స్ మెయింటినెన్స్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేశ్వరావు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మీరా, ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సిపిజి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆరు అతిసార కేసులు నమోదు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ప్రాంతంలో గురువారం కొత్తగా ఆరు కేసులు నమోదు అయినట్లు వైద్యులు తెలిపారు. వీరిలో



జగ్గయ్యపేట చెరువు బజార్ చెందిన వై స్వరాజ్యం, బంగారు పేటకు చెందిన కె వెంకటలక్ష్మి, బూదవాడకు చెందిన డి అలివేలు, గంగ్రాయికి చెందిన ఎం కోటేశ్వరి, వత్సవాయి మండలం వేములనర్వ కు చెందిన సిహెచ్ గురవమ్మ, భీమవరం చెందిన ఎస్ నాగమణి అతిసార బారిన పడ్డారు. వీరిలో ఎం కోటేశ్వరి, సిహెచ్ గురవమ్మ లను విజయవాడ హాస్పిటల్ కు రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కొండపల్లి



మున్సిపాలిటీ పరిధిలోని ఏబీఎన్ పేట అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ కే పుష్పలత, కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు 0-5 వయసు పిల్లల తల్లులకు స్టాప్ డయేరియా క్యాంపైన్లో భాగంగా సూపర్వైజర్ జీ రమాదేవి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రత్నకుమారి, టీ జ్యోతి కుమారి, అంగన్వాడీ హెల్పర్ విజయనిర్మల జ్యోతి పాల్గొన్నారు.

విత్తనాల వాడకంపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-వత్సవాయి: గ్రామీణ ఉత్పత్తి పథకంలో భాగంగా బిపిటి 5204 ఫౌండేషన్ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని జగ్గయ్యపేట వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ భవాని



అన్నారు. మండలంలోని భీమవరం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో గ్రామీణ ఉత్పత్తి పథకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాల ద్వారా పండించిన పంటలను రైతులు తదుపరి మూడు సంవత్సరాలు పాటు విత్తనాలు వాడుకోవచ్చని తెలిపారు. పంట సాగు సమయంలో కేలీలు పరీక్షించుకొని సరియైన మోతాదులో ఏనుగులు వాడుకొని మంచి విత్తనాలను రైతులు సొంతంగా తయారు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి సత్యవతి మాట్లాడుతూ వరి విత్తనాలను రాయితీపై అందజేస్తున్నావని తెలిపారు కావలసినవారు వినియోగించుకోవాల్సిందిగా కోరారు ప్రస్తుతం భూసార పరీక్షల కోసం మట్టి నమూనాలను సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు స్థానిక రైతులు సేవా కేంద్రాల్లో సంప్రదించి మట్టి నమూనాలను తీయించుకోవాల్సిందిగా తెలియజేశారు పరీక్షలు అనుసరించి ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి రవికుమార్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-విజయవాడ: డివైఎఫ్ఐ, సుందరయ్య గ్రంథాలయం కమిటీ ఆధ్వర్యంలో రాణిగారితోటలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పుప్పాల కృష్ణ మట్లాడుతూ అల్లూరి సీతారామరాజును స్ఫూర్తిగా తీసుకొని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి యువత పోరాడాలని, అప్పుడే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. మోడీ పాలనలో నిరుద్యోగం తాండవిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా విక్రయిస్తూ, రిజర్వేషన్లు అమలు చేయనీయకుండా, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా మోడీ ప్రభుత్వం యువత జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన హరించి వేయబడుతున్న హక్కులను కాపాడుకోవడమే అల్లూరి సీతారామరాజుకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అయన స్ఫూర్తితో ప్రశ్నించే గొంతుకలం కావాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వంలో అటవీ హక్కులు హరించి వేయబడుతూ గిరిజనుల జీవనోపాధిని దెబ్బతీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య గ్రంథాలయ కమిటీ సభ్యులు తమ్మిన చంద్రశేఖర్, నాయకులు వై.కృష్ణ, ఈశ్వర్, ఆదామ్ తదితరులు పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి ఎసిజి డాక్టర్ ఎ.మహేష్‌తో పాటు ఆయాశాఖాధిపతులు, ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, స్వయం పాలన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటీష్ పాలకులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని, స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఎందరికో స్ఫూర్తి కలిగించిన ఆయన అమరత్వం అజరామరమని అన్నారు. ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ యం ప్రభాకర్‌రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పి రత్నావళి, సూపరింటెండెంట్ ఇంజనీర్లు రామ్‌మోహన్‌రావు, నరసింహమూర్తి పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు ప్రాణాల అర్పించారని, ఆయన త్యాగం ఈనాటి యువతకు స్ఫూర్తిదాయకమని నగర పోలీసు కమిషనర్ పిహెచ్‌డి రామకృష్ణ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిపి కె.శ్రీనివాసరావు, ఎడిసిపి కృష్ణమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు. సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్‌కుమార్ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **జగ్గయ్యపేట:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని మండలంలోని గంగ్రాయి మెయిన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నేలవెల్లి రమేష్‌బాబు మాట్లాడుతూ సీతారామరాజు అతిచిన్న వయసులోనే గిరిజన యువతీ యువకులను సంఘటిత పర్చి దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారిపై ఏవిధంగా పోరాడింది వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి కుమారి, రమాదేవి, దేవదానం, పద్మావతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు. **తిరువూరు:** స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని తిరువూరు నగర పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అల్లూరి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, కమిషనర్ లోవరాజు కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. తిరువూరులోని బీసీ బాలుర వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారామరాజు జయంతి జరిగింది. ఈ సందర్భంగా వార్డెన్ హనుమాన్ నాయక్ అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చెరుకు మోహన్‌కృష్ణ, బలగాని వెంకటేశ్వరరావు, నరసింహారావు, సన్నీ, దిలీప్, ప్రవీణ్, వరుణ్, తేజ పాల్గొన్నారు. **కంచికచర్ల:** కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్.కనకారావు, బిడిసి నిర్వాహకులు ఆవుల పెరయ్య పాల్గొన్నారు. **నందిగామ:** రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్రరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ఇబ్రహీంపట్నం:** డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రంలో అల్లూరి చిత్రపటానికి చీఫ్ ఇంజనీర్ ఓ అండ్ యమ్ టి.నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె.వి.నాగేశ్వరరావు, తిరుమలప్రసాద్, మల్లికార్జునరావు, పి.అనురాధ తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్:** ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్‌లో అల్లూరి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు పూలమావేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సోము భరత్ కుమార్, యు.వెంకటేశ్వరరావు, జే.ఆనందకుమార్, శ్రీరామ్ ఇందిరా పాల్గొన్నారు. స్వాతి రోడ్డు శివాలయం సెంటర్‌లో 42వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష, తిరుపతి సురేష్ దంపతులు అల్లూరికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు సుబ్బయ్య, జనసేన నాయకులు ఎమ్‌డి ఆయాజ్, దాసి రామ్మోహన్ పాల్గొన్నారు.


విఎంసిలో...


రాణిగారితోటలో...


ఇబ్రహీంపట్నంలో...


నందిగామలో...


తిరువూరులో...

పలుచోట్ల రంగా జయంతి


మైలవరంలో మాట్లాడుతున్న రాధా

ప్రపజాశక్తి-జగ్గయ్యపేట: వంగవీటి మోహన్‌రంగా జయంతి కార్యమ్రాలను ఎన్‌టిఆర్ జిల్లాలో గురువారం నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్డులో నందు శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను పూలమాలవేసి నివాళులర్పించారు. పోచంపల్లి గ్రామంలో విఎంఆర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని ఉదయభాను ఆవిష్కరించారు. కాపు వారధి టీం, అఖిల భారత కాపు సమైక్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. **మైలవరం:** మైలవరంలో స్థానిక మదర్ థెరిస్సా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రంగా విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి రంగా తనయుడు వంగవీటి రాధాకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అక్కల గాంధీ, నూతలపాటి బాల కోటేశ్వరరావు, బొప్పన భవ కుమార్ పాల్గొన్నారు. **కంచికచర్ల:** స్థానిక నెహ్రూ సెంటర్‌లోని రంగా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాధారంగా మిత్ర మండలి సభ్యులు ఉప్పు స్వామి, దేవిరెడ్డి శ్రీనివాసరావు, దాసరి రాజ, చాపా సత్యం, బివిఆర్, దేవిరెడ్డి విఘ్నేశ్వరరావు పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** చీమలపాడు గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, టిడిపి అధ్యక్షుడు బెజవాడ శంకర్, మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు పాల్గొన్నారు. **వీరులపాడు:** నరసింహారావుపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రమాదేవి పాల్గొన్నారు. **తిరువూరు:** రంగా చిత్రపటానికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉయ్యూరు జయప్రకాష్, పసుపులేటి రవీంద్ర, లింగినేని సుధాకర్ పాల్గొన్నారు. **గంపలగూడెం:** స్థానిక పార్థసారథి సెంటర్లో జరిగిన కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు చింతలపాటి వెంకటకృష్ణ పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** మండల పరిధిలోని తాడిగూడెం, రెడ్డిగూడెం, కూనపరాజుపర్వ గ్రామాల్లో రంగా జయంతి నిర్వహించారు. **నందిగామ:** అనాసాగరం వద్ద రంగా విగ్రహానికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాటి వెంకటకృష్ణ, చలమల కృష్ణ, కొండూరు వెంకట్రావు, ఏచూరి రాము, కాసర్ల శ్రీనివాసరావు, మండవ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** సత్తుపల్లి రోడ్డులో రంగా విగ్రహానికి మంత్రి కొలుసు పార్థసారథి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ఆర్ఐ వల్లభనేని వెంకటేశ్వరరావు, కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్ రంగాకు నివాళులర్పించారు. అనంతరం అన్నదారం ఏర్పాటు చేశారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో దేవాభక్తుని నాగబాబు ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు పంపిణీ చేశారు. గాజులపేటలోని సహాయమాత పాఠశాలలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంటకృష్ణప్రసాద్, వంగవీటి రాధాకృష్ణ రంగాకు నివాళులర్పించారు. **వన్‌టౌన్:** 45వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఠాగూర్ వర్మ, బొమ్ము గోవింద, లక్ష్మి రాంబాబు పాల్గొన్నారు.



పెరటి తోటల పెంపకంతో ప్రయోజనం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పెరటి తోటల పెంపకం ద్వారా ప్రకృతితో ప్రత్యేక అనుబంధం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గురువారం ఆయన కలక్టరేట్ లోని సమావేశపు మందిరంలో పాఠశాల ప్రాంగణంలో పెరటి తోటల పెంపకం(కిచెన్ గార్డెన్)పై విద్య, అటవీ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషక విలువలు ఎక్కువగా ఉండే కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల తోటల పెంపకం, వినియోగంతో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా మంచి ఆహారాన్ని పండించే విధానం, పర్యావరణంపై విజ్ఞానాన్ని పెంపొందించడం, నేలల సంరక్షణ తదితర అంశాలపై పెరటి తోటల పెంపకం ద్వారా విద్యార్థులకు అవగాహన ఏర్పర్చాలన్నారు. దీన్ని ప్రోత్సహించేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 100 పాఠశాలల్లో పెరటి తోటల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 10న మచిలీపట్నం, 11న గుడివాడ, 12న ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. తక్కువ స్థలంలో వివిధ రకాల పెరటి తోటల పెంపకానికి సంబంధించిన విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఘంటసాల కషి విజ్ఞాన కేంద్ర ప్రతినిధులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో ప్రతి ఒక్క విద్యార్థి మొక్కను నాటి సంరక్షించే విధంగా ప్రోత్సహిం చాలని, అందుకు మొక్కల పంపిణీకి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారిణి తాహెర సుల్తాన, వ్యవసాయ శాఖ జెడి ఎన్ పద్మావతి, ఉద్యానవన శాఖ అధికారిణి జే జ్యోతి, పిడి డిఆర్డిఎ (ఇంచార్జ్) ఎస్వి నాగేశ్వర నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

రూ.4.39 కోట్లతో రహదారులు అభివృద్ధి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలోని రూ.4.39కోట్ల నిధులతో గ్రామాల్లో 109 రహదార్లకు మోక్షం కలుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గురువారం రహదారుల నిర్మాణ పనుల ప్రణాళికపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఏలూరు రోడ్డులోని తన కార్యాలయంలో సమావేశమయ్యారు. రహదారుల నిర్మాణానికి వివిధ విభాగాల ద్వారా మంజూరైన నిధుల వివరాలను పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ శ్రీనివాస్ ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అంతర్గత రహదారుల, గ్రామాలను కలిపే ప్రధాన రహదారుల నిర్మాణానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి నిధులు తీసుకొస్తానని చెప్పారు. ఇతర ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ రహదారుల సమస్య పరిష్కారానికి పంచాయతీరాజ్ అధికారులు కూడా చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకుడు పిన్నమనేని బాబ్జి, పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ శ్రీని వాస్, డి.ఈ వెంకటేశ్వరరావు, ఏఈలు సూరిబాబు పాల్గొన్నారు.

వంగవీటి రంగాకు నివాళి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మైన్స్, ఎక్సైజ్ మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక రేవతి సెంటర్లో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాధా రంగా మిత్రమండలి నాయకులు బుల్లెట్ ధర్మారావు టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **కంకిపాడు :** కంకిపాడులో వంగవీటి రంగా విగ్రహంను ఆయన తనయుడు రాధాకష్ణతో పాటు స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్, లు ఆవిష్కరించారు. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ముప్పా రాజా, కాపు నేత దాసరి రాము, మండలం టీడీపీ అధ్యక్షుడు సుదిమళ్ళ రవీంద్ర పాల్గొన్నారు. **మోపిదేవి :** పెదకళ్లేపల్లి గ్రామ పంచాయతి , పాలకేంద్రం సెంటర్లోచ, సంత బజార్ సెంటర్ లో గల రంగా విగ్రహాలకు బాదర్ల లోలాక్షుడు నాయుడు అధ్వర్యంలో నివాళులర్పించారు. పెదకళ్లేపల్లి ఎంపీటీసీ అరజా ఆశాదేవి, గుమ్మడి నరసింహారావు, కేతరాజు శ్రీనివాసరావు, గోళ్ళ శ్రీనివాసరావు ,నంద్యాల రాంబాబు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** ఉయ్యూరు ప్రధాన సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్, మాజీ కౌన్సిలర్ వంగవీటి శ్రీనివాసప్రసాద్ పాల్గొని నివాళులర్పించారు. అలాగే కాటూరు సెంటర్ లో ఇందిరాసి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రంగా జయంతి ఘనంగా నిర్వహించారు. **ఘంటసాల :** మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో తాడికొండ చిన్న, జనసైనికులు, రాధ-రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నాయకులు వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **గుడ్లవల్లేరు :** కూరాడ గ్రామం సెంటర్లో గల ఆయన విగ్రహానికి గుడివాడ నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. **గన్నవరం :** రంగా విగ్రహానికి విజయవాడ రూరల్ మండలం రామవర ప్పాడు గ్రామంలో గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఉపసర్పంచ్ కొల్లా ఆనంద్, టిడిపి నాయకులు తదితరులు నివాళులర్పించారు. **పెడన :** పెడనలోని 12వ వార్డులోని రంగ విగ్రహానికి ఎమ్మెల్యే కాగిత కష్ణ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, కౌన్సిలర్ మట్ట శివ పావని, జనసేన పార్టీ నాయకులు కూనపురెడ్డి రంగయ్య, వరుదు రాము, వరుదు సురేంద్ర ప్రముఖ పారిశ్రామికవేత్త చందన నారాయణరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** వైసిపి పార్టీ కార్యాలయం వద్ద అల్లూరి సీతారామరాజు వంగవీటి మోహన్రంగా చిత్రపటాలకు మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నివాళులర్పించారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు రాజనాల మాణిక్యాలరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి జనసేన పార్టీల ఆధ్వర్యంలో గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు నివాలులర్పించారు.



తాగునీరుపట్ల శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో అధ్యక్షతన అతిసార వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శేష మాంబ మాట్లాడుతూ తాగు నీరు పట్ల శ్రద్ధ వహించాలని, పైపులు లీకేజీ లేకుండా చూసు కోవాలన్నారు. డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అతిసారం వచ్చినప్పుడు ఓఆర్ఎస్, జింక్ మాత్రలు ఉపయోగించాలని, ఓఆర్ఎస్ ద్రావణం శరీరంలో కోల్పోయిన నీటిని మరియు ఖనిజాలను తిరిగి నింపుతుందని, జింక్ రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుందన్నారు. శ్రీకాకుళం కమిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, మండల అధికారులు, ఘంటసాల, శ్రీకాకుళం, ఘంటసాల పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల డాక్టర్లు వి ప్రమోద కుమార్, పి హనుమరావు, యు నిఖిత ప్రసాద్, సర్పంచ్ లు, గ్రామ సెక్రెటరీలు పాల్గొన్నారు.

రైతు బజారు ఏర్పాటు చేయాలని వినతి

పెనమలూరు : తాడిగడప మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కాలేజీ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఇరిగేషన్ బందరు కాలువ కట్టమీద రైతు బజార్ ఏర్పాటు చేయాలని స్థానిక సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాలు సేకరించి స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తాడిగడప మున్సిపాలిటీ సిపిఎం పార్టీ కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ రైతు బజార్ను ఇంజనీరింగ్ కాలేజీ లోపలకొన్ని నెలలపాటు నడిపారని, తర్వాత అది ఖాళీ చేయించి రోడ్డు మీద కూరగాయాలు అమ్ముకోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుచేత కాలవ కట్టమీద ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసినట్లయితే తాడిగడప, పోరంకి, కానూరు ఆటోనగర్ నుండి వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. స్పందించిన ఎంఎల్ఎ ఆగస్టు నెల ఆఖరుకు రైతు బజార్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారి వెంకట్రావు, వై సరళ, పుసులూరి పాత లక్ష్మి, అశోక్ కుమార్, పద్మావతి. వెంకటరెడ్డి పాల్గొన్నారు.



ఎంఎల్ఎకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సురేష్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఉంగుటూరు : తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అనిగాని సురేష్ తండ్రి అనిగాని సాంబశివరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు గురువారం జరిగిన దిన కార్యక్రమం సందర్భంగా గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సురేష్ కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో అస్తవ్యస్తంగా పారిశుధ్యం

• విజృంభిస్తున్న దోమలు

ప్రజాశక్తి - గన్నవరం : పల్లెల్లో దోమలు విజంభించడంతో జనాలు రోగాలతో అల్లాడుతున్నారు. వానలతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. చెత్త కుళ్లిపోయి దుర్వాసన కొడుతోంది. మురుగు వల్ల అదే సమస్య వస్తుంది. దీంతో దోమలు పెరిగి జనాలపై దాడులు చేస్తున్నాయి. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. గన్నవరం పట్టణంలో కనీసం ఫొంగింగ్ చేయడం లేదంటున్నారు. పట్టణంలోని చెంచులకాలనీ, గౌడపేట, ముస్లింపేట, దళితవాడ తో పాటు శ్రీనగర్ కాలనీలో మురుగు నిలిచిపోతుంది. దోమలకు నిలయంగా మారాయని నివాశితులు తెలిపారు. విష జ్వరాలు అధికంగా రావడంతో ఆసుప తుల్లో రోగులు పెరుగుతున్నారు. మలేరియా, డెంగ్యూ వస్తుందని జనాలు భయపడుతున్నారు. కేసరపల్లి లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. వాటిని క్లీన్ చేసే నాథుడు లేరు. అజ్జంపూడి, తెంపల్లి, బిబిగూడె , చిన ఆవుటపల్లి, ముస్తాబాద, సూరంపల్లి గ్రామాల్లో డ్రైయిన్లు పారడం లేదు. మురుగుతోదోమలు ఉత్పత్తి పెరిగి విజంభిస్తున్నాయని జనాలు తెలిపారు. ఇప్పటికే జ్వరాలతో బాధలు పడుతున్నామని చెప్పారు. ముస్తాబాద, గన్నవరం ఆసుపత్రుల్లో జ్వరాల రోగల సంఖ్య పెరుగుతోంది. డెంగ్యూ లాంటిది వస్తే చికిత్సలు చేయడం సాధ్యం కాదని చెబుతున్నారు. విజయవాడ లాంటి ఆసుపత్రికి రోగులను తర లించాల్సి వస్తుందని తెలిపారు. పంచాయతీలో చెత్త, మురుగు శుభ్రం చేసే పరిస్థితి కనిపించడం లేదు. నిధుల్లేక పోవడమే కారణమని అంటున్నారు. గత ఎనిమిది నెలలుగా ప్రభుత్వం బిల్లులు మంజూరు ని లిపేయడంతో నిధుల కొరత ఏర్పడిందని చెప్పారు. మండలంలోని 21 పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవడానికి అధికారులు ముందుకు రావడం లేదు. మురుగు గోతుల్లో బ్లీచింగ్, కిరోసిన్ చల్లిస్తే దోమలు ఉత్పత్తి ఉండదని అంటున్నారు. గన్నవరం లో వార్డులో రెండు రోజుల కోసారి కూడా చెత్తను తీసుకెళ్లడం లేదని తెలిపారు. ఎక్కడ చెత్త అక్కడే ఉ టుందని, ఈపరిస్థితుల్లో జనాలు పడుతున్న అవస్థ లు వర్ణాతీతంగా ఉన్నాయి. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు పారిశుద్ధ మెరుగుదలకు దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం

సూర్యావతి వర్ధంతి సభలో ఐద్వా నేతల పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ: హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. సింగ్‌నగర్‌లోని ఎంబి భవన్‌లో మానికొండ సూర్యావతి 31వ వర్ధంతి, అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐద్వా సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ధూన్నీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రమాదేవి, జిల్లా కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ సూర్యావతి మహిళా సంఘాన్ని ఏర్పాటు చేయడం లో ముఖ్య భూమిక పోషించారని, మహిళా అభ్యుదయం కోసం, మహిళా సమస్యలపై పోరాడేవారని తెలిపారు. గ్రామాలలో మరుగుదొడ్లు ఉండాలని అవగాహన కల్పించడమే కాకుండా నిర్మించారని అన్నారు. ఆమె పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. తెల్ల దొరలకు వ్యతిరేకంగా బానిసత్వ నిర్మూలనకు ప్రాణాలొడ్డి పోరాడిన వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవి కుమారి, ఆషా, అమ్ములు, అరుణ, పిచ్చమ్మ, నిర్మల, లత, మల్లేశ్వరి, చంద్రమణి, కామేశ్వరి, సత్య, జమలమ్మ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి నండూరి ప్రసాదరావు కార్మిక భవన్‌లో సూర్యావతి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు అనేక అవమానాలు, అణిచివేతలకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కొండపల్లి మాజీ సర్పంచ్ బి.అమ్మాజీ మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టి స్వయంకృషితో పైకి రావాలని అందుకు ప్రభుత్వం కూడా తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు పార్వతి, బేబీ సరోజిని, ఉపాధ్యక్షురాలు నవీన, ఎన్.వెంకటరావమ్మ, జయమ్మ, రమణమ్మ, మహిళలు నాగమణి, సిహెచ్ పార్వతి, రాణి, సరోజిని తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** మానికొండ సూర్యావతి మహిళా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేశారని మహిళా సంఘం ఎ.కొండూరు మండల కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి అన్నారు. మండలంలోని చీమలపాడు మెయిన్ సెంటర్లో మానికొండ సూర్యావతి 31వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉమాదేవి మాట్లాడుతూ అత్యాచారాలకు వ్యతిరేకంగా, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం సూర్యావతి పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు టి.విజయలక్ష్మి, కె.కృష్ణకుమారి, ఎం.స్వరాజ్యం, పి.పద్మ తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్:** నిరంతరం మహిళల సమస్యలపై వారి పక్షాన నిలబడి పోరాటం సల్పిన మహిళా ఉద్యమ నాయకురాలు మానికొండ సూర్యావతి అని ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి తెలిపారు. 50వ డివిజన్‌లో మానికొండ సూర్యావతి 31వ వర్ధంతి సభ గురువారం కొత్తపేట మోటూరు హనుమంతరావు భవన్‌లో జరిగింది. తొలుతగా మానికొండ సూర్యావతి చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, నాయకులు ఇ.వి.నారాయణ, ఐద్వా నాయకులు వెంకటరత్నం, అరుణ, రమ పాల్గొన్నారు.


సింగ్‌నగర్‌లో...


ఎ.కొండూరులో...


ఇబ్రహీంపట్నంలో...

జిఓ 117ను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నందిగామ: యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నందిగామ మండలంలో ముమ్మరంగా జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగా పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో 117ని రద్దు చేసి పాఠశాలల విలీనాన్ని ఆపాలన్నారు. ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. డీఏస్ కన్నా ముందు ఉపాధ్యాయులకి ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.రమణయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రెడ్డి, చిన్నం నరసింహారావు, రాష్ట్ర పూర్వ కౌన్సిలర్ కుంచం లక్ష్మీనారాయణ, యల్లమందయ్య , స్వామి, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.



రేపు మంచినీటి సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-విజయవాడ: మంచినీటి పైప్‌లైన్‌కు ఇంటర్ కనెక్షన్ మరమ్మతు పనులు చేస్తున్నందున శనివారం 4వ డివిజన్‌లోని పలు ప్రాంతాలకు నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు సర్కిల్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.సామ్రాజ్యం తెలిపారు. ఈ నెల 6వ తేదీన నాలుగవ డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ రిజర్వాయర్ వెనుక రోడ్డులో మరమ్మతుల కారణంగా శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, విజయలక్ష్మీకాలనీ, సుబ్బారావు కాలనీ, న్యూ కాలనీ, భారతీనగర్, శ్రీనివాసనగర్, అంబేద్కర్ కాలనీ, కనకదుర్గ గజెటెడ్ ఆఫీసర్‌కాలనీ, గురునానక్‌కాలనీ, సిటిఓ కాలనీ, కామినేని నగర్ తదితర ప్రాంతాలకు మంచినీటి సరఫరా నిలిపివేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

కంప్యూటర్ ఆపరేటర్ల వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యను జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గ గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంటిఎస్ ఫైల్ నిమిత్తం కలిశారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

బోలే బాబాను అరెస్టు చేయాలి : జెవివి

ప్రజాశక్తి-తిరువూరు: ఉత్తరప్రదేశ్ లో 120 మంది అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న బోలే బాబా అనే సూరజ్ పాల్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జనవిజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్ డిమాండ్ చేశారు. సామాన్యులను అజ్ఞానం, మూఢనమ్మకాలలోకి నెట్టి తమ స్వార్ధ ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం బాబాలు, స్వాములు, రాజకీయ నాయకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ప్రజల ఆశలు, భయాలు పెట్టుబడిగా మార్చుకొని ఆధ్యాత్మికత ముసుగులో రాజకీయ నాయకుల తోడ్పాటుతో అనేక మంది బాబాలు ప్రజల్ని తీవ్రంగా మోసం చేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగం ఆకాంక్షలకు అనుగుణంగా పౌరులందరూ శాస్త్రీయ దృక్పథం అలవాటు చేసుకోవాలన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: పెళ్లి అయిన ఏడాది కూడా తిరక్కుండానే భర్త, అత్త, ఆడపడుచుల కట్నం వేధింపులకు ముక్కుపచ్చలారని నాగులవంచ శ్రావణి జీవితాన్ని బలిచేశారని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.శ్రీదేవి మండిపడ్డారు. స్థానిక కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్ నుంచి పలు వీధుల్లో ఐద్వా పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో నాగులవంచ శ్రావణి మృతిని నిరసిస్తూ సంఘీభావంగా గురువారం మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు అరికట్టే విధంగా కఠినమైన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు గాదె ఆదిలక్ష్మి, వెంకటరత్నం, అరుణ, రమ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికులను తొలగిస్తే ఉద్యమం : సిఐటియు

ప్రజాశక్తి-నందిగామ: మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను రాజకీయంగా వేధిస్తూ బలవంతంగా తొలగిస్తే సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం నందిగామ మండలం రాఘవాపురం ఎంపిపి పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను రాజకీయంగా వేధిస్తూ స్వచ్ఛందంగా తొలగిపోవాలని, అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తూ సంతకాలు పెట్టాలంటూ మండల విద్యా శాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒత్తిడి చేశారు. విషయం తెలుసుకున్న సిఐటియు నాయకులు అక్కడకు చేరుకున్నారు. ఎలాంటి కారణాలు లేకుండా కార్మికులను బలవంతంగా తొలగిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రి వెంకటేశ్వర్లరావు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

జగ్గయ్యపేట ఎమ్మెల్యేకు సిఐటియు వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మధ్యాహ్న భోజన పథకం కార్మికులను తొలగించరాదని ఏపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)ను కోరారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎమ్మెల్యేను కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎంతో బాధ్యతగా తమ విధులు నిర్వహిస్తున్నారన్నారు. కొన్ని స్కూళ్లలో కార్మికులను అక్రమంగా రాజకీయ కక్షతో తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఏజెన్సీ కార్మికులను తొలగించమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, నాయకులు ఎన్.నాగమణి, జగ్గయ్యపేట, వత్సవాయి మండల కార్యదర్శులు షేక్ గౌస్‌మియా, బి.రాము, ఎస్.రామనాథం, రావెళ్ల శేషు తదితరులు పాల్గొన్నారు.


నందిగామలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు గోపాల్

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ